


శ్రీరస్తు

అట్టాల సుందరాష్టకమ్

శుభమస్తు

- భావార్థముతో -

అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

అట్టాల సుందరాష్టకమ్ - భావార్థముతో -

- - - === - - -

ఈ అద్భుతమైన స్తోత్రమును పాండ్య వంశ రాజులలో ఒకరైన శ్రీ విక్రమ పాండ్య, మధురై మీనాక్షీ ఆలయ దైవమైన శ్రీ సుందరేశ్వరునిపై రచించారు. మధురై నగరమును వర్ణించే హాలాస్య పురాణములో ఈ స్తోత్ర ప్రస్తావన ఉన్నది.

- - - === - - -

విక్రమపాండ్య ఉవాచ:

01. కళ్యాణాచల కోదండకాంత దోర్దండ మండితమ్।
కబళీకృత సంసారం కల యేట్టాలసుందరమ్॥

క్షీర సాగర మధన సమయములో ఆవిర్భవించిన హాలాహలమును లోక సంరక్షణార్థమై స్వీకరించి గరళ కంఠుడై, ప్రళయ కాలములో ఈ విశ్వమును తనలో లయము చేసుకుని, మేరు పర్వతమును వింటిగా చేసుకుని, దండాయుధమును చేతబూని, అత్యంత సుందరుడైన శ్రీ సుందరేశ్వరుని ధ్యానిస్తున్నాను.

- - - === - - -

02. కాలకూట ప్రభాజాల కళంకీ కృత కంధరమ్।
కళాధరం కళామౌళిం కలయేట్టాలసుందరమ్॥

చంద్రరేఖను శిరసున ధరించి సముద్రమునుండి ఆవిర్భవించిన కాలకూట విషమును గ్రహించి, ఆ విషప్రభావముతో నీలకంఠుడై మెరిసిపోతూ దర్శనమిస్తు శ్రీ సుందరేశ్వరుని మనఃపూర్వకముగా ధ్యానిస్తున్నాను.

- - - === - - -

03. కాలకాలం కళాతీతం కళావంతం చ నిష్కళమ్।
కమలాపతి సంస్తుత్యం కలయేట్టాల సుందరమ్॥

కమలాపతియైన విష్ణుదేవునిచే సంస్తుతించబడువాడు, మృత్యుదేవత అయిన యమునికి మృత్యు స్వరూపుడైనవాడు, కాలమునకు లొంగనివాడు, చంద్రశేఖరుడు, ఎటువంటి మచ్చ లేనివాడు అయిన శ్రీ సుందరేశ్వరునికి నమస్కరిస్తున్నాను.

– – – === – – –

04. కాంతార్ధం కమనీయాంగం కరుణామృతసాగరమ్।
కలికల్మషదోషఘ్నం కలయేట్టాల సుందరమ్॥

కలిదోషములను నివారించువాడు, తన సతికి సగము శరీరమిచ్చి అర్ధనారీశ్వరుడైన వాడు, సుందర స్వరూపుడు, దయాసముద్రుడు అయిన శ్రీ సుందరేశ్వరుని ప్రార్థిస్తున్నాను.

– – – === – – –

05. కదంబకాననాధీశం కాంక్షితార్థసురద్రుమమ్।
కామశాసనమీశానం కలయేట్టాలసుందరమ్॥

కామదేవుడైన మన్మధుని శిక్షించినవాడు, కదంబ వనములకు అధీశుడు, భక్తుల కోరికలను తీర్చు కల్పవృక్షము వంటివాడు, అయిన శ్రీ సుందరేశ్వరుని ప్రార్థిస్తున్నాను.

– – – === – – –

06. సృష్టాని మాయయా యేన బ్రహ్మాండాని బహూని చ।
రక్షితాని హతాన్యంతే కలయేట్టాలసుందరమ్॥

తన మాయచేత ఆవిర్భవించిన సమస్త విశ్వమును సృజించి, పాలించి, లయము చేసేవాడు, కాలకూట విషమును మధుర ఫలమువలే స్వీకరించినవాడు అయిన శ్రీ సుందరేశ్వరుని మనఃపూర్వకముగా ధ్యానిస్తున్నాను.

– – – === – – –

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

07. స్వభక్తజనసంతాప పాపాపద్భంగతత్పరమ్।
కారణం సర్వజగతాం కలయేట్టాలసుందరమ్॥

సమస్త జగత్తుకు మూలస్వరూపమైనవాడు, తన భక్తుల పాపములను, వారి ఆవేదనలను తొలగించువాడు, ఆయిన శ్రీ సుందరేశ్వరుని ప్రార్థిస్తున్నాను.

– – – === – – –

08. కులశేఖరవంశోత్థభూపానాం కులదైవతమ్।
పరిపూర్ణం చిదానందం కలయేట్టాల సుందరమ్॥

ఆధ్యాత్మిక ఆనందముతో తనలో తాను రమించువాడు, పాండ్యవంశ కులదైవ మయినవాడు, కుళోత్తుంగ రాజ వంశీకులచే ఆరాధింపబడినవాడు అయిన అతి సుందరుడు శ్రీ సుందరేశ్వరుని మనఃపూర్వకముగా ప్రార్థిస్తున్నాను.

– – – === – – –

09. అట్టాల వీర శ్రీశంభోరష్టకం వరమిష్టదమ్।
పఠతాం శృణ్వతాం సద్యస్తనోతు పరమాం శ్రియమ్।

అత్యంత పవిత్రమైన ఈ శివాష్టకమును, నిత్యం భక్తి శ్రద్ధలతో పఠించినవారికి, శ్రీ సుందరేశ్వరుడు, కోరిన అన్ని వరాలను ప్రసాదించి అనుగ్రహిస్తాడు.

– – – === – – –

– – ఇతి శ్రీహాలాస్యమాహాత్మ్యే విక్రమపాద్యకృతం “ శ్రీ అట్టాల సుందరాష్టకమ్ ’ సంపూర్ణమ్ – –

– – – === – – –

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)

Kiron Type Institute